జయజయ శంకర




హరహర శంకర

శాంకర సంవత్సరం 2533

సంపుటి : 4 సంచిక : 1 & 2

# శ్రీ కామకోటి వాణి

శ్రీ విశ్వావసు పుష్య - మాఘ మాసం, జనవరి-ఫిబ్రవరి 2026



శ్రీ కంచికామకోటి పీఠం, కాంచీపురము



# కృష్ణం వందే జగద్గురుమ్

పార్థాయ ప్రతిబోధితాం భగవతాం నారాయణేన స్వయమ్
వ్యాసేన గ్రథితాం పురాణ మునినా మధ్యే మహాభారతమ్ ॥
అద్వైతామృత వర్షిణీం భగవతీం అష్టాదశాధ్యాయినీం ।
అంబ! త్వాం అనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్ ॥
నమోస్తుతే వ్యాస విశాల బుద్ధే ఫుల్లారవిందాయత పత్రనేత్ర! ।
యేన త్వయా భారత తైలపూర్ణః ప్రజ్వలితో జ్ఞానమయః ప్రదీపః॥
ప్రపన్న పారిజాతాయ తోత్ర వైత్రైక పాణయే ।
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృత దుహే నమః ॥

భగవంతుడి యొక్క అనేక అవతారాలను మనం ఈ భూలోకంలో చూస్తున్నాం.

యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।
అభ్యుత్థానం అధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥
పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతామ్ ।
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥



లోకంలో ధర్మానికి హాని, ధర్మాచరణం చేసినవారికి కష్టం కలిగినప్పుడు – ధర్మంలో విశ్వాసం, ధర్మ విజ్ఞానం, ధర్మంలో అభిరుచి తగ్గినప్పుడు భగవంతుడు ఏదో ఒక స్వరూపాన్ని ధారణ చేసుకొని ఈ భూలోకంలో అవతరిస్తారు. అలా అనేకసార్లు అవతరించారు కూడా! మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, పరశురామ, రామ, ఇలా అనేక అవతారాలు వచ్చాయి. అప్పుడప్పుడు ఆయన విశేష అనుగ్రహం కూడా మన మీద ఉంటుంది. శ్రీకృష్ణావతారము పరిపాలనమూర్తి అయిన శ్రీమహావిష్ణువు యొక్క విశేష అవతారము. ప్రతి అవతారములో ఒక్కో ఉద్దేశ్యం ప్రధానంగా ఉంటుంది. వేదసంరక్షణము, ఆస్తిక్యం, భూలోకాన్ని కాపాడటం, ధర్మం యొక్క సందేశం ఇవ్వడం ఇలా అనేక కారణాలు ఉంటాయి.

కృష్ణావతారం చిత్రమైన అనేక ఉద్దేశ్యాలతో ఉంటుంది. కృష్ణలీలలు ఒకవైపు, భగవద్గీత ఉపదేశం మరొకవైపు.

**"యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।**
**తత్ర శ్రీర్విజయో భూతిః ధ్రువానీతిర్మతిర్మమ ।"**

ధర్మ సామ్రాజ్యాన్ని స్థాపితం చేయడానికి అర్జునునికి సారథ్యం వహించిన సమయంలో సైన్యబలమా భగవంతుడు ఇచ్చిన ఆత్మబలమా – ఏది గొప్పదన్న విశ్లేషణ, వివేచన కలిగినప్పుడు కృష్ణావతార విశేషంగా భగవద్గీత నిలిచింది. రామావతార సమయంలో ఆంజనేయస్వామి దూతగా వెళ్ళారు. రావణ, కుంభకర్ణ, విభీషణ పాత్రల ద్వారా రాజసాన్ని తామసాన్ని, సాత్వికతను వెలిబుచ్చారు. కృష్ణావతారంలో స్వయంగా భగవంతుడే దూతగా వెళ్ళారు. మహాభారతంలో

"భూయాత్ భారత పంకజం కలిమల ప్రధ్వంసిన శ్రేయసే"

భారత గ్రంథము బురదలో పుట్టిన తామరపువ్వులాగా మంచి – చెడు అనే అనేక విషయాలు కలిగి ఉన్నది. ఇందులో నుండి స్వీకరించిన విషయాలు స్వయం పరిపక్వత, వివేకం కలిగించాలి.



దానికి ధైర్యం, సంకల్పశక్తి ఉండాలి. మన సంకల్పం మంచిగా ఉన్నా దానికి తగిన బలం, ఐశ్వర్యం సమకూరి, అది సద్వినియోగం కావాలి. నిర్వహణపరంగా వ్యక్తిగతమైన, సమాజపరమైన వికాసం కలగాలి. వీటిని గురించిన అనేక విషయాలు భారతంలో చెప్పబడ్డాయి. భారత గ్రంథంలో లేని విషయం బయట మనం తెలుసుకోవడం అరుదు. జీవితానికి అవసరమైన అనేక విషయాలను మహాభారతం మనకు ఇస్తున్నది. దానికి ప్రధాన నాయకుడు కృష్ణపరమాత్మ. ఆయన స్వయంగా శాంతి ప్రయత్నము, సారథ్యము, దాంతోపాటు ఉపదేశాలు చేశారు. వాటిని తెలుసుకోవడం భారత ప్రజలకు ఉన్న సదవకాశం.

ఒక పరంపరను తయారుచేసే శక్తి, మనలోని మంచి అభిప్రాయాలను మన పిల్లలకు ఇచ్చే ఒక సామర్థ్యం, సాత్విక జీవనవిధానాన్ని ఈ పురాణాలు, శాస్త్రాలు మనకు తెలియపరుస్తున్నాయి. దానికి కథారూపంగా మనకి లభించిన మంచి కల్పవృక్షము మహాభారతం, అందులోని భగవద్గీత ద్వారా కృష్ణపరమాత్మ మనకి జీవనరేఖను అందించారు. మనం ఎంత శ్రద్ధగా చదివినా, అభ్యాసం చేసినా మనకు ఉండే ఆయుష్షులో ధర్మాన్ని - ధర్మసూక్ష్మాన్ని పూర్తిగా గ్రహించడం కష్టమైన విషయం. అందుకని ఇటువంటి ధర్మబోధకాలైన గ్రంథాలు మొదట సరళమైన భాషలో వీటిని చదవాలి లేదా గురువు ద్వారా తెలుసుకోవాలి. కృష్ణపరమాత్మ జగద్గురువులుగా

**"వసుదేవసుతం దేవం కంస చాణూర మర్దనం।**
**దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ ॥"**

అనే విశేషణంతో భగవద్గీతని ఉపదేశం చేసారు. అదే విధంగా ఆదిశంకరాచార్యులవారు

**"గేయం గీతా నామ సహస్రం, ధ్యేయం శ్రీపతి రూపం అజస్రం**
**నేయం సజ్జన సంగే చిత్తం, దేయం దీనజనాయచ విత్తం"**

అని ఉపదేశం చేశారు. విశ్వరూప సందర్శనం నుంచి ప్రారంభించే విష్ణు నామ సహస్రం - 'విశ్వం, విష్ణుర్ వషట్కారః' ప్రారంభించి 'సర్వప్రహరణాయ చ ఓం నమ ఇతి' అన్న నామంతో పూర్తి చేస్తు పారాయణం శ్రవణం చేయాలి. 'గీతా ఉపదేశ 18 అధ్యాయాలలో జీవితంలో ఎంత ఆశ పడవచ్చు ఎంతవరకు ప్రయత్నం చేయవచ్చు, ఎంతవరకు ఆచరించవచ్చు అనే విషయాలను ప్రస్ఫుటంగా భగవద్గీత ద్వారా భగవంతుడు మనకు




తెలియజేశారు. అందుకని భగవంతుని యొక్క సందేశమైన గీతాపారాయణ చేస్తూ జీవితానికి అన్వయించుకోవాలి.

మన దేశంలోని ప్రజలకు వేదశాస్త్రాలు, ఉపనిషత్తులు సందేశాలు ఇస్తున్నాయి. తదనుగుణంగా అనేక స్తోత్రాలు, గ్రంథాలు మహాత్ములు వ్రాసి మనకు అందించారు. తైత్తరీయ ఉపనిషత్తులో శిక్షావల్లి, భృగువల్లి, ఆనందవల్లి అనే అధ్యాయాలు ఉన్నాయి. శిక్షావల్లిలో ఈరోజు భారతీయ విద్యావిధానం గురించి ఆలోచన జరుగుతున్నది. అలాగే శాస్త్రం - జీవితం యొక్క సారాన్ని, లక్ష్యాన్ని, ఉద్దేశ్యాన్ని మనకు ప్రకటిస్తుంది.

**'తస్మాత్ శాస్త్రం ప్రమాణంతే కార్య అకార్య వ్యవస్థితౌ'**

శాస్త్రాన్ని ఆధారంగా పెట్టుకుని మన వ్యవస్థలో విషయాలు జరుగుతున్నాయి. పంచభూతాలు కాలుష్యం కాకూడదు అన్నది శాస్త్ర వచనం. పూర్వం ఆ విజ్ఞానాన్ని కార్యరూపంలో మన దేశంలో



చేసి చూపించారు. ఈ మధ్యకాలంలో మనకు శ్రద్ధ, సౌకర్యం, ఏర్పాట్లు తగ్గి, పర్యావరణ ముప్పు వస్తోంది. మహాకవి కాళిదాసు చెప్పినట్లుగా

**'పురాణమిత్యేవ న సాధు సర్వం**
**నా చాపి కావ్యం నవం ఇత్యవద్యం**
**సంతః పరీక్ష్య అన్యతరత్ భజంతే**
**మూఢః పర ప్రత్యయనేన బుద్ధిః'**

ఏది మంచిదో దాన్ని గ్రహించాలి. (పాతది కాబట్టి విడిచి పెట్టడమో, స్వీకరించడమో కాకుండా కొత్తదాన్ని నిరాకరించడం కాకుండా, శాస్త్రప్రకారం ఏది మంచిదో దాన్ని నిర్ణయించి ఆచరించాలి.) యాజ్ఞవల్క్య స్మృతి, మను స్మృతి, గౌతమధర్మసూత్రం వంటివి ప్రమాణ శాస్త్రాలుగా ఉన్నాయి. ఈ శాస్త్రాలన్నింటికీ ప్రతీకగా మనకు కర్మ, ధర్మ, భక్తి, జ్ఞాన మార్గాలు ఉన్నా, ఎలా అనుసరించాలన్న సందేహం వస్తుంది. అన్నీ వదిలిపెట్టేసి ధ్యానం చేస్తే భగవంతుడు అనుగ్రహిస్తారని చెప్పలేము. కర్మమార్గం మాత్రం అనుసరిస్తూ కఠోరంగా వ్యవహరించినా తప్పులేదని అనుకోకూడదు. నేను భక్తిప్రపత్తులతో ఉన్నాను కనుక బాధ్యతలు ఏవీ స్వీకరించకుండా భగవన్నామం చేస్తున్నాను అన్నా లాభంలేదు! జీవితం అనేది కర్తవ్యనిష్ఠతో కూడుకున్నది. 'కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన' అనే ఒక తత్త్వాన్ని చెప్పిన దేశం మనది. దేశ సంస్కృతి, వ్యక్తిత్వం, భారతీయ ప్రజల యొక్క మానసిక సంస్కారం స్థిరంగా ఉండాలి. భౌతిక ప్రపంచంలో మనం బ్రతుకుతున్నా కానీ అత్యాశ, ఆడంబరం, అవహేళన, నిరాశ లేకుండా జీవితం గడపటానికి కావలసిన సమతుల్యత ఉండాలి.

ప్రపంచంలో ఉండే వాళ్ళందరూ ఆత్మగౌరవం, మనోనిబ్బరంతో వుండాలి. 'ఆత్మనిర్భరత' అంటే మనకు అవసరమైన విషయాలు మనమే సంపాదించుకోవడం! అందుకు అవసరమైన మనోవృత్తి ఎలా ఉండాలో భగవద్గీత మనకు ఉపదేశం చేస్తోంది. తైత్తరీయ ఉపనిషత్తు శిక్షావల్లిలో 'తస్మాత్ సర్వౌషధ ముచ్యతే' అని 'అన్నం' గురించి చెపుతారు. మట్టి నీరు బాగుండాలి. అన్నం మంచి ప్రదేశంలో వండాలి. అప్పుడే శరీరానికి, మనస్సుకి పుష్టి. అన్నాన్ని ప్రసాదంగా స్వీకరించాలి. ఇంద్రియ ప్రవృత్తి – నివృత్తి కోసం కృష్ణపరమాత్మ కర్మేంద్రియ, జ్ఞానేంద్రియ జ్ఞానం గురించి భగవద్గీతలో చెప్పారు.

విద్యావిధానం అంటే కేవలం అక్షరజ్ఞానం మాత్రమే కాదు, అనుభవజ్ఞానం కూడా ఉండాలి. ఆధ్యాత్మిక జ్ఞానం తోడవ్వాలి. ఈరోజు ప్రపంచంలో చూస్తున్న వ్యాపార, వైద్య, రక్షణ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి కొత్త విజ్ఞానంతో పాటుగా మంచి ఆత్మగుణాలు కలిగిన వ్యక్తులు, వ్యవస్థలు ఉండాలి.

విజ్ఞానం, వ్యాపారం, శాంతిభద్రతలు, మంచిసంస్కారం కోసం సంస్కార సహిత విద్య అవసరం. అందరూ వారివారి జీవితాలలో మంచి సంకల్పాలు తీసుకుని, ధ్యానం, జపం, సత్యం ఆచరిస్తూ దైవ ఉత్సవాలను సందర్శనం చేస్తూ ఉండాలి. పెద్దవాళ్ళను గౌరవిస్తూ, అవసరమైన సదుపాయాలు చేస్తూ సంతుష్టిగా ఉండే సేవాకార్యక్రమాలు చేయాలి. వికలాంగులకు సహాయం చేయాలి. చదువులో అవసరం ఉన్నవారికి తోడ్పాటు అందించాలి. మొత్తానికి ద్వేషం తగ్గి, ప్రేమ, స్నేహం, శ్రద్ధ పెరిగి సహకారంతో అందరినీ కలుపుకుని సామరస్యమైన, శ్రేయోదాయకమైన, సౌజన్యమైన, శాంతి



ప్రధానమైన వికాసంతో కూడిన జీవనం గడపాలి. అందరూ దేశం యొక్క ఉన్నతికి పనిచేయాలి. నాగరికత పట్ల వినయవిధేయతలు, విశ్వాసం ఉండాలి. దానికి ఆ లీలాకృష్ణ పరమాత్మ యొక్క తెలివి, జ్ఞానము, ఈశ్వరీయశక్తి, ప్రతిభ, ప్రేమ, అనుగ్రహస్ఫూర్తి, ప్రేరణ, అందరికీ కలిగి తద్వారా 'లోకా స్సమస్తా సుఖినో భవంతు' అనే ప్రధాన లక్ష్యం భారతీయ ప్రజలకు అందజేయడానికి ప్రార్థన



ప్రయత్నం చేస్తున్నాము.

**'యోంతః ప్రవిశ్య మమ వాచమిమాం**
**ప్రసుప్తాం సంజీవయత్యఖిల శక్తిధర స్వధామ్నా**
**అన్యాంశ్చ హస్త చరణ శ్రవణ త్వగాదీన్**
**ప్రాణాన్నామో భగవతే పురుషాయ తస్మై నమః'**

భగవంతుడు మన మనస్సులో సత్సంకల్పాలు కలిగిస్తూ, ఆయనకు సేవ చేయడానికి మనకు శక్తిసామర్థ్యాలు కలిగించాలని జగద్గురువులైన శ్రీకృష్ణపరమాత్మను ప్రార్థిస్తూ...

**'యాదేవి సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా నమస్తస్యై, నమస్తస్యై నమస్తస్యై నమోనమః'**

**ధర్మో రక్షతి రక్షితః**

**జయజయ శంకర – హరహర శంకర**

# జగద్గురు యాత్రా విశేషాలు



**తేదీ: జనవరి 2, 2026** పూజ్యశ్రీ శంకర విజయేంద్రసరస్వతి స్వామివారు శ్రీ కామాక్షీ అమ్మవారి ఆలయంలో 'శ్రీ కామాక్షి అమ్మన్ పాదయాత్ర సమితిని' ఆశీర్వదించారు. మార్గశిర పౌర్ణమి సందర్భంగా ఆ రోజున భక్తులు శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయానికి పాదయాత్రగా చేరుకుని, విశేషపూజలలో పాల్గొన్నారు.




జయజయ శంకర ఇంటర్నేషనల్ స్కూల్ మరియు రామాయణ పాఠశాలల సందర్శన







**తేదీ: జనవరి 2, 2026**

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు పూనమల్లి సమీపంలో గల నజ్రత్‌పేటలోని శ్రీరామాయణ పాఠశాలను సందర్శించి విద్యార్థులను, అధ్యాపకులను, భక్తులను ఆశీర్వదించారు. తదనంతరం శ్రీ స్వామి వారు నజరత్‌పేటలోని శ్రీ జయేంద్ర సరస్వతి ఆయుర్వేదకళాశాలలో నూతనంగా నిర్మించిన ఔట్ పేషెంట్ క్లినిక్ మరియు 'కామకోటి మార్గ్'ని ప్రారంభించారు. అక్కడ శ్రీస్వామివారి సన్నిధిలో గణపతిహోమం పూర్ణాహుతి జరిగింది. అనంతరం నజరత్‌పేటలోనే ఉన్న జయజయ శంకర ఇంటర్నేషనల్ స్కూల్ సందర్శించి విద్యార్థులను మరియు సిబ్బందిని ఆశీర్వదించారు.





**తేదీ: జనవరి 2, 2026** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు చెన్నైలోని నారద గానసభలో శ్రీ పార్థసారథిస్వామి సభ 125వ సంవత్సర వార్షిక వేడుకలను సందర్శించి ఆశీర్వదించారు. త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా శాస్త్రీయసంగీత విద్వాంసులు త్యాగరాజ పంచరత్నకృతులను ఆలపించారు.







**తేదీ: జనవరి 8, 2026** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు మరియు పూజ్యశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివార్లు ఈ మధ్యాహ్నం కలవైని సందర్శించారు. శ్రీకామకోటి పీఠం 66వ 67వ శంకరాచార్యుల బృందావనం వద్ద పూజ్య ఆచార్యులు పూజలు నిర్వహించారు.





**తేదీ: జనవరి 11, 2026**

పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు అత్తూర్‌లో ఉన్న వేదపాఠశాలను సందర్శించి పర్యావరణ సంరక్షణకు విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించి, విద్యార్థులను, అధ్యాపకులను, మరియు భక్తులను ఆశీర్వదించి, అనుగ్రహభాషణం చేశారు.







**తేదీ: జనవరి 14, 2026** శ్రీ కంచి కామకోటిపీఠంలో ఉత్తరాయణ పుణ్యకాలం సందర్భంగా విశేషపూజలు జరిగాయి. సంక్రాంతి సందర్భంగా ఆచార్యులు పచ్చిపసుపు మొక్కలు, చెఱకుగడలను, తీర్థ ప్రసాదాలను భక్తులకు ఇచ్చి ఆశీర్వదించారు.







**తేదీ: జనవరి 23, 2026** శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురువులు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు ఈరోజు ఉదయం 9 గంటలకు కాంచీపురం దగ్గర ఏన్నాత్తూరులోని శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ విశ్వమహావిద్యాలయంలో వివిధ కార్యక్రమాలను ప్రారంభించారు. శ్రీ కంచి మహాస్వామి ట్రస్ట్ మరియు సేఠ్ ఘసిరామ్ గోపికిషన్ బద్రుకా ఎడ్యుకేషనల్ సొసైటీ, (హైదరాబాద్) ఆధ్వర్యంలో "హిందూ ఛారిటీ మేనేజ్‌మెంట్" సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంచీపురం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హిందీలో అనుగ్రహభాషణం చేశారు.







**తేదీ: జనవరి 25, 2026** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు 'శ్రీకామాక్షీ శ్రీవిద్యా సమితి' ఆధ్వర్యంలో జరిగిన సహస్రదళపద్మారాధన కార్యక్రమానికి విచ్చేసి, పాల్గొన్నవారిని ఆశీర్వదించారు.

---

**తేదీ: జనవరి 24, 2026 శనివారం,** చెన్నైలోని ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్‌లో నిర్వహించిన "టీచర్స్ కాన్‌క్లేవ్" కార్యక్రమం విజయవంతంగా, ఘనంగా జరిగింది. పూజ్య జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వాముల వారి దివ్యానుగ్రహంతో, ప్రముఖ వక్తల ప్రబోధాలు సభను అత్యంత ప్రేరణాత్మకంగా తీర్చిదిద్దాయి. ఈ కార్యక్రమానికి 1000 కి పైగా టీచర్లు హాజరు అయ్యారు.










**తేదీ: జనవరి 26, 2026** పూజ్యశ్రీ స్వామివారు షోలింగర్ సమీపంలోని నాగపూండిల గ్రామంలో శ్రీనాగేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి, యాగశాలలో హోమాలను, పూజలను తిలకించారు. ఈ ఆలయ కుంభాభిషేకం జనవరి 28న జరిగింది.



**తేదీ: జనవరి 27, 2026** శ్రీ కాంచీ కామకోటి పీఠానికి చెందిన మూడు ఏనుగులు అటవీ శాఖ అధికారుల ద్వారా శుభప్రాయంగా కాంచీపురానికి చేరాయి. వాటి క్షేమం, సౌఖ్యం, సముచిత సంరక్షణ దృష్ట్యా పీఠం విస్తారమైన, సౌకర్యవంతమైన గజశాలను నిర్మించింది.

పీఠ పరంపరలో భాగంగా ప్రతిదినం ఉదయం గజపూజ నిర్వహించడం ఆనవాయితీ. గజాల ఆయురారోగ్యాలు కుదుటపడాలని, సమస్త లోకాలలో శాంతి, శుభం, మంగళం విరాజిల్లాలని ఈ పూజ చెయ్యబడుతుంది.

సుసంపన్నమైన పచ్చదనంతో కళకళలాడే గజశాల ప్రాంగణంలో అందమైన చెరువు, మట్టిస్నానానికి ప్రత్యేక స్థలం, విస్తారమైన సంచరణ మార్గం ఏర్పాటు చేయబడ్డాయి. సహజ వాతావరణంలో గజాలు ఆనందంగా విహరించేలా అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి.

# శ్రీ రాజగోపాలస్వామి దేవస్థానం-మన్నార్గుడి-కుంభాభిషేకం













**తేదీ: జనవరి 27, 2026** విల్లుపురం నుండి మన్నార్గుడి చేరుకున్న పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శోభాయాత్రగా శ్రీరాజగోపాలస్వామి దేవస్థానానికి తీసుకెళ్లారు. స్వామివారు శ్రీరాజగోపాలస్వామివారి దర్శనానంతరం ఇతర సన్నిధులను దర్శించుకొని, యాగశాలలో జరుగుచున్న హోమాలను తిలకించి, పూర్ణాహుతి నిర్వహించారు. అనుగ్రహభాషణం చేసి భక్తులను ఆశీర్వదించారు. జనవరి 28 ఉదయం శ్రీ రాజగోపాలస్వామి ఆలయానికి స్వామివారి సన్నిధిలో మహాకుంభాభిషేకం జరిగింది.







**తేదీ: జనవరి 28, 2026** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు కుంభకోణంలోని శ్రీ సారంగపాణిస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వామివారిని స్వాగతించారు. స్వామివారు ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. పూజ్యశ్రీ స్వామివారికి ఆలయ సంప్రదాయాల ప్రకారం గౌరవ సత్కారం నిర్వహించారు.



**తేదీ: జనవరి 28, 2026** పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు కుంభకోణంలోని శ్రీశంకరమఠం చేరుకున్నారు. స్వామివారికి అక్కడి అర్చకులు పూర్ణకుంభ స్వాగతాన్ని పలికారు. విశేషపూజల అనంతరం స్వామివారు అనుగ్రహభాషణం చేసి ఆశీర్వదించారు.

# కావేరిలో మాఘస్నానం












తేదీ: జనవరి 29, 2026

పూజ్యశ్రీ స్వామివారు ఈరోజు ఉదయం నెరూరులో కావేరీనదిలో మాఘస్నానం చేశారు. అనంతరం నెరూరు గ్రామంలోని శ్రీ సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతి స్వామివారి అధిష్ఠానాన్ని దర్శించుకున్నారు.














**తేదీ: జనవరి 29, 2026** ఈరోజు సాయంత్రం పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారు నమక్కల్ జిల్లాలోని మోహనూర్ గ్రామం చేరుకున్నారు. నిర్వాహకులు స్వామివారికి పూర్ణకుంభ స్వాగతాన్ని పలికారు. మోహనూర్ గ్రామంలో జరిగిన భక్త జన భజన సభలో స్వామివారు భక్తులను ఆశీర్వదించి, అనుగ్రహ భాషణం చేశారు.







**తేది: జనవరి 30, 2026** పూజ్యశ్రీ స్వామివారు నమక్కల్ వివేకానంద విద్యా సంస్థలను సందర్శించి యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఆశీర్వదించి, అనుగ్రహభాషణం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యం స్వామివారికి ఘనంగా స్వాగతం పలికింది.



**తేది: ఫిబ్రవరి 15, 2026** కాంచీపురంలోని శ్రీ కాంచీ కామకోటి పీఠంలో మహా శివరాత్రి మహోత్సవం అపార భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. రాత్రి అంతా విశేష పూజలు కొనసాగగా, పూజ్య జగద్గురువులు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామివారికి అభిషేకం నిర్వహించి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి మరియు శ్రీ మహాత్రిపురసుందరి అమ్మవార్లకు పూజలు సమర్పించారు.

మఠ ప్రాంగణంలో రాత్రంతా భజనామృతం మార్మోగి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం పూజ్య శ్రీ ఆచార్యులు శ్రీ ఏకాంబరేశ్వర స్వామి మరియు శ్రీ రామనాథస్వామి దేవాలయాలలో దర్శనం చేసుకున్నారు.







తేదీ: ఫిబ్రవరి 18, 2026 శ్రీ కాంచీ కామకోటి పీఠం 67వ పీఠాధిపతి శ్రీ మహాదేవేంద్ర సరస్వతి శంకరాచార్య స్వాముల వారి ఆరాధన మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.






**తేదీ: ఫిబ్రవరి 20, 2026** కాంచీపురం ఏనత్తూరులోని శ్రీ శంకర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో, ఎల్ అండ్ టీ వాల్వ్ సంస్థ యొక్క సిఎస్ఆర్ కార్యక్రమం కింద స్థాపించబడిన నేత్ర వైద్య విభాగాన్ని పూజ్యశ్రీ శంకరాచార్య స్వాములు ఆశీర్వదించి ప్రారంభించారు.

*Hara Hara Sankara* *sri:* *Jaya Jaya Sankara*



**SHRI SHANKARA VIJAYENDRA SARASWATHI**

**Ramayana Pathashala**

**Nazarathpet, Chennai - 600123**

## Admission - 2026-27

**CBSE Schooling up to 12th Standard - No tuition fees**

**Integrated with Vedic and Cultural Practices**

### Curriculum Highlights

ॐ **Daily Practices**

- Sandhyavandanam & Samithadanam
- Brahmayajnam

ॐ **Language & Literature**

- Samskritam, Srimad Ramayanam

ॐ **Vedic Learning:** Suktas, Slokas, Sahasranama-s

ॐ **Health & Discipline**

- Suryanamaskaram,
- Yoga and Sports

ॐ **Tradition & Values**

- Sadhacara Sampradaya - Regular practice

ॐ **Eligibility**

- Only for Brahmin Boys with Upanayanam .
- Admission from 5th to 8th Standard.

**Scan the QR Code to fill the application form**

**Contact : Dr. V. Nagarajan - 9894641226**


JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA
JAYA JAYA SHANKARA
HARA HARA SHANKARA
SANATANA DHARMA SEVA GRAMAM, PODILI
KANCHI KAMAKOTI PEETAM
SRI KANCHI KAMAKOTI
SANKARA VIDYALAYA (BOYS)
(CBSE Affiliation No 130803)
SANATANA DHARMA SEVA GRAMAM
(Obulakkapalli, Podili, Markapur Dist., AP)
(AN INITIATIVE OF SRI KANCHI KAMAKOTI PEETAM)
Our Features:
• CBSE Curriculum
• Well Qualified faculty
• Strong emphasis on Values, Culture and Empathy
• Spacious Classrooms
• 33 acres with modern Infrastructure
• Computer and Science Labs
• Indoor and Outdoor Sports facility
• Digital and Physical Library
• Technology enabled Learning
• Skill Development
• School buses for Transportation
ముఖ్యాంశాలు:
• CBSE పాఠ్యాంశాలు
• నిష్ణాతులైన బోధనా సిబ్బంది
• విలువలు, సంస్కృతి-సాంప్రదాయాలపై బలమైన ప్రాధాన్యత
• విశాలమైన తరగతి గదులు
• ఆధునిక మౌలిక సదుపాయాలతో 33 ఎకరాలు
• కంప్యూటర్ మరియు సైన్స్ ల్యాబ్‌లు
• ఇండోర్ మరియు అవుట్‌డోర్ క్రీడా సౌకర్యం
• లైబ్రరీ మరియు డిజిటల్ లైబ్రరీ
• టెక్నాలజీ ఆధారిత అభ్యాసం
• స్కిల్ డెవెలొప్మెంట్
• రవాణా కోసం స్కూల్ బస్సులు
ADMISSIONS OPEN 2026-27 FOR CLASSES 4 TO 9
Contact Us: 08499 243719 08499 243775, 93920 94667
Hostel Facility Available
JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA



# Sri Chandrasekharendra Saraswathi Viswa Mahavidyalaya

Deemed to be University, Enathur, Kanchipuram 631561
A Unit of Sri Kanchi Kamakoti Peetam Charitable Trust

## offers UG, PG and PhD degrees in various domains

**Sanskrit | Shilpa Sastra | Manuscriptology | Ayurveda**
**Engineering & Technology | Management | Commerce | Law**
**Science | Allied Health Science | Education | Arts & Humanities**

- Experienced faculty
- Advanced laboratories
- Attractive scholarships
- Excellent placement
- MoUs with reputed institutions
- Green campus
- Vibrant sports & culturals
- Homely hostel facility
- Transport facility from nearby districts

Scan the QR for more details on Admissions

For more details, contact:
Mob.: 96290 32323, 96290 01144, 73059 74770
Mail: admission@kanchiuniv.ac.in
Website: www.kanchiuniv.ac.in


Quality higher education rooted in the Indian value system



SRI KAMAKOTI TOURYATRIKA TRUST

# శ్రీ కామకోటి వాణి

మాస పత్రిక



శ్రీ కామకోటి వాణి మాసపత్రిక చందాదారుగా చేరండి / చేర్పించండి

**సంవత్సర చందా రూ. 680/- రూపాయలు**

Magazine Post ద్వారా పంపబడును.

UPI

srikamakotivaani@icici

వివరాలకు సంప్రదించగలరు :

7200 825 000

E-Mail : skvsubscriptions@gmail.com

Bank Details

| | | |
|---|---|---|
| A/c Name | : | Sri Kamakoti Touryatrika Trust SKV |
| Bank | : | ICICI Bank |
| Account No. | : | 440705000345 |
| IFSC Code | : | ICIC0004407 |

BHIM

Scanner for Payments

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

SRI CHANDRAMOULEESWARAYA NAMAHA



SHRI KANCHI KAMAKOTI PEETAM

JAGADGURU SHANKARACHARYA SWAMIGAL

SHRIMATAM SAMSTHANAM

1, SALAI STREET, KANCHIPURAM, TAMILNADU - 631502 INDIA

www.kamakoti.org

fb.me/srikamakoti

youtube.com/kanchimath

twitter.com/kanchimatham

instagram.com/kanchimutt

Koo

koo @kamakoti


www.kamakoti.tv

www.kanchimuttseva.org

ESEVA PORTAL

for Online Puja Bookings &
Contributions

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA



సాయం ప్రాతః సంధ్యయో స్సన్నిధానే భావద్రష్ట్రైరర్చితా మానసాబ్జే ।
స్వాన్ముఖ్యం మే కల్పయంత్వాత్మభూత్యా యేఽహం తేషాం కింకరః శంకరాణామ్ ॥